నలువైపుల ఉన్న బాప్‌దాదా యొక్క నయన సితారలకు, విశ్వ ఆధార మరియు ఉద్ధార ఆత్మలకు, మాస్టర్ దు:ఖహర్త సుఖకర్తలకు, విశ్వపరివర్తకులైన పిల్లలకు చాలా చాలా హృదయపూర్వక స్నేహం, హృదయపూర్వక ప్రియస్మృతులు మరియు కోటానుకోట్ల వరదానాలను స్వీకరించండి. మంచిది.

## సత్యమైన మరియు స్వచ్ఛమైన హృదయంతో పరమాత్మకు స్నేహిగా అయ్యి ప్రతి ప్రాప్తి యొక్క అనుభవానికి అధికారి అవ్వండి ...15-11-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన మనస్సు యొక్క స్నేహంతో బోళానాథుడైన బాబాని తమవారిగా చేసుకునే స్నేహి పిల్లలను చూస్తున్నారు. ఇటువంటి మనస్పూర్వక స్నేహి పిల్లలను చూసి బాప్‌దాదా కూడా ఓహో! నా స్నేహి పిల్లలూ! ఓహో!! అని పాటలు పాడుకుంటున్నారు. పరమాత్మని యొక్క ఈ స్నేహాన్ని కేవలం ఈ సంగమయుగంలోనే అనుభవం చేసుకోగలరు. ఇటువంటి స్నేహి పిల్లలు మనస్సుతో బాబాని జ్ఞాపకం చేస్తారు, సదా బాబా స్మృతిలోనే ఉంటారు వారే బాబా యొక్క హృదయసింహాసనాధికారులు అవుతారు. అటువంటి స్నేహి పిల్లలకు బాప్‌దాదా విశేషంగా అమృతవేళలో ఏదొక విశేష వరదానాన్ని ఇస్తారు ఎందుకంటే మనస్పూర్వక స్నేహానిచ్చే స్నేహి పిల్లలు బాప్‌దాదాని కూడా తమ వైపుకి ఆకర్షించుకుంటారు; ఎందుకంటే వారిది మనస్పూర్వకమైన, సత్యమైన స్నేహం. జీవితంలో స్నేహం లేకపోతే ఆ జీవితంలో ఆనందం ఉండదు. బాబా యొక్క నిస్వార్ధ, అవినాశి స్నేహం ఎంత ప్రియమైనదో పిల్లలైన మీ అందరూ అనుభవీలే. పరమాత్మ స్నేహం ఈ బ్రాహ్మణ జీవితానికి పునాది. అందువలన మీరందరు స్నేహానికి పాత్రులు మరియు అనుభవీ పిల్లలు. జ్ఞానం ఉంది కానీ జ్ఞానంతో పాటు పరమాత్మ స్నేహం కూడా అవసరం ఎందుకంటే ఎక్కడైతే స్నేహం ఉంటుందో అక్కడ అన్నీ అనుభవం చేసుకోవటం సహజం అనిపిస్తుంది. స్నేహ శక్తి బాబాకి చాలా సమీపంగా తీసుకువస్తుంది. స్నేహశక్తి అనేది బాప్‌దాదా యొక్క వరదాని హస్తం సదా తమ తలపై ఉన్నట్లు అనుభవం చేయిస్తుంది. స్నేహం అనేది సదా బాబా యొక్క ఛత్రచ్ఛాయగా అవుతుంది. స్నేహిలు సదా స్వయాన్ని బాబాని తోడుగా అనుభవం చేసుకుంటారు. స్నేహి ఆత్మ పసదా రమణీయంగా ఉంటుంది. నిస్సారంగా ఉండదు, రమణీయంగా ఉంటుంది. స్నేహి ఆత్మ సదా నిశ్చితంగా మరియు నిశ్చింతగా ఉంటుంది. స్నేహి స్వయాన్ని సదా బాబాని స్మృతి చేయటంలో సహజయోగిగా అనుభవం చేసుకుంటుంది. జ్ఞానం అనేది బీజం కానీ బీజంతో పాటు స్నేహం అనే నీరు కూడా కావాలి. బీజానికి నీరు అందకపోతే ఫలప్రాప్తి అనుభవం అవ్వదు. జ్ఞానంతో పాటు పరమాత్మని స్నేహం సదా సర్వప్రాప్తుల యొక్క ఫలాన్ని అనుభవం చేయిస్తుంది. స్నేహంలో ప్రాప్తుల యొక్క అనుభవం చాలా సహజం. కేవలం జ్ఞానం ఉండి స్నేహం లేకపోతే ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలు వస్తాయి. స్నేహం గనుక ఉన్నట్లయితే సదా స్నేహ సాగరంలో లవలీనమై ఉంటారు. స్నేహి ఆత్మకు ఒక్క బాబాయే ప్రపంచం, సదా మస్తకంపై శ్రీమతం అనే చేయి ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటారు. అవినాశి స్నేహం కల్పమంతా స్నేహిగా తయారుచేస్తుంది. సదా

Created by Universal Document Converter

మనస్ఫూర్వక స్నేహం యొక్క అనుభవీనేనా? మధ్యలో స్నేహంలో ఏ లీకేజ్ లేదు కదా? అని ప్రతి ఒక్కరు స్వయాన్ని పరిశీలించుకోండి.ఏదైనా విశేషత గురించి కానీ, విశేష గుణం గురించి కానీ ఏ ఆత్మ పట్ల అయినా ఆకర్షితం అయితే పరమాత్మపై ప్రేమ అవినాశిగా ఉండడానికి బదులు లీకేజ్ ఉన్నట్లే. లీకేజ్ ఉన్నవారు సదా స్నేహిగా, సదా బాబా తోడుని, బాప్‌దాదా యొక్క వరదాని హస్తం సదా తలపై ఉన్నట్లుగా అనుభవం చేసుకోలేరు. అందువలనే జ్ఞాని ఆత్మలు ప్రియమే కానీ జ్ఞానంతో పాటు సత్యమైన మనస్సు, బాబా యొక్క అవినాశి స్నేహం అవసరం. ఒకవేళ జ్ఞానంతో పాటు బాబా యొక్క స్నేహం కొంచెం అయినా తక్కువ ఉంటే, సత్యమైన, స్వచ్ఛమైన మనస్సు యొక్క స్నేహం కొంచెం తక్కువగా ఉన్నా కానీ అక్కడక్కడ శ్రమ చేయవలసి ఉంటుంది. పురుషార్థంలో యుద్ధం చేయవలసి ఉంటుంది. అందువలన నిరంతర స్మృతి మరియు నిరంతర ప్రేమలో లీనమైపోయిన ఆత్మ పర్వతాన్ని దూదిగా చేసుకుంటుంది. ఎందుకంటే స్నేహంలో ప్రాప్తులు స్పష్టంగా అనుభవమవుతాయి. ఎందుకంటే ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ శ్రమ తక్కువగా ఉంటుంది. ప్రేమ మరియు స్నేహం తక్కువగా ఉంటే శ్రమ అనిపిస్తుంది.

కనుక ఈరోజు బాప్‌దాదా సత్యమైన మనస్సుతో బాబాకి స్నేహి, శ్రమముక్తులుగా సదా స్నేహసాగరంలో ఎంత వరకు లీనమై ఉన్నారు అనేది పరిశీలిస్తున్నారు. జ్ఞానం బీజం కానీ బీజానికి స్నేహమనే నీరు అవసరం. లేకపోతే సహజ ఫలం, ప్రాప్తుల యొక్క ఫలం, అనుభవాల యొక్క ఫలం తక్కువ అనుభవం అవుతాయి. ప్రస్తుత సమయంలో బాప్‌దాదా ప్రతి బిడ్డను ప్రతి ప్రాప్తి యొక్క అనుభవీమూర్తిగా చూడాలనుకుంటున్నారు. ప్రతి శక్తి యొక్క, ప్రతి ప్రాప్తి యొక్క, ప్రతి గుణం యొక్క అనుభవం అవుతుందా? అని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. అనుభవం అనే అధికారం ఉంటే ఆ అధికారం ముందు ఏ పరిస్థితి ప్రభావం వేయలేదు. నేను ఆత్మను అనే విషయం జ్ఞానం యొక్క తెలివితో పిల్లలందరికీ తెలుసు మరియు చెప్తారు కూడా కానీ నడుస్తూ, తిరుగుతూ ప్రతి సమయం ఆత్మ స్వరూపం యొక్క అనుభూతి ఉందా? జ్ఞానం యొక్క ప్రతి విషయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? అనుభవీమూర్తి ఎప్పుడైనా ఏ పరిస్థితిలోనైనా అచంచలంగా, స్థిరంగా ఉంటారు. అలజడిలోకి రారు ఎందుకంటే అధికారాలు అయితే చాలా ఉన్నాయి కానీ అన్నింటికంటే గొప్ప అధికారం అనుభవం యొక్క అధికారం. అనుభవం యొక్క అధికారం ఉన్నట్లయితే ప్రతి శక్తి, జ్ఞానం యొక్క ప్రతి పాయింట్, ప్రతి గుణం మీ ఆజ్ఞానుసారం నడుచుకుంటాయి. ఏ సమయంలో ఏ శక్తి కావాలంటే ఆ శక్తిని ఆహ్వానిస్తే సెకండులో సహయోగి అయిపోతుంది. ఒకవేళ అనుభవం యొక్క అధికారం తక్కువగా ఉంటే శ్రమ చేయవలసి ఉంటుంది. అనుభవీలు మాస్టర్ సర్వశక్తివంతులు. మాస్టర్ ఆజ్ఞాపిస్తే శక్తులు సమయానుసారంగా రాకపోవటం, శ్రమించాల్సిరావటం లేదా సమయం పట్టిందంటే మీరు మాస్టర్ సర్వశక్తివంతులు ఎలా అయినట్లు! ప్రతి సబ్జక్టు మరియు జ్ఞానం యొక్క ప్రతి పాయింట్, యోగశక్తి యొక్క అనుభవి అవ్వండి. నా బాబా, మధురమైన బాబా అని బాబాని జ్ఞాపకం చేసుకోగానే ఒక్క సెకండులో లీనమైపోవాలి; ఇటువంటి అనుభవం ఉందా? ఏ సమయంలో ఏ ధారణ అవసరమో ఆ సమయంలో ఆ ధారణ కార్యంలో ఉపయోగించగలుగుతున్నారా? లేక పని అయిపోయిన తర్వాత ఆలోచన వస్తే అనుభవం యొక్క అధికారమూర్తులు అని అనరు. యజమాని శక్తివంతుడు అయితే ప్రతి శక్తి, ప్రతి గుణం మీ ఆజ్ఞలో ఉన్నాయా? అనుభవం యొక్క అధికారం అనే సీట్‌పై లేదా సింహాసనంపై సదా

Created by Universal Document Converter

ఉంటున్నానా? అని ప్రతి ఒక్కరూ మిమ్మల్ని మీరు చూస్కోండి. అనుభవం అనే సీట్‌పై సెట్ అయ్యి ఉండేవారు అంటే సంకల్పం చేయగానే జరిగిపోవాలి, శ్రమ చేయనక్కర్లేదు. సమయం పట్టదు. ప్రతి శ్రీమతం ద్వారా జీవితం సహజంగా సంపన్నం అయిపోతుంది ఎందుకంటే ముందు చెప్పాను కదా - సత్యమైన, స్వచ్ఛమైన మనస్సు గల స్నేహి, లవలీన ఆత్మ గురించి బాప్‌దాదా కూడా హాజరైపోతారు. ఎవరైతే ప్రతి శ్రీమతాన్ని ఆచరించటంలో హాజరుగా ఉంటారో వారికి భగవంతుడు కూడా హాజరు అయిపోతారు. మీరు చిత్తం ప్రభూ! అనండి, ప్రభువు హాజరైపోతారు. సహజ స్మృతి అనేది బ్రాహ్మణ జీవితం యొక్క సహజ గుణం.

మొదటిసారిగా వచ్చినా కానీ లేక బాబావారిగా అయ్యి చాలాకాలం అయినా కానీ అందరికీ ప్రతి శక్తి మరియు గుణం సహజ సంస్కారం అయ్యిందా? ప్రతి ఒక్కరిలో ఏదొకటి సహజ సంస్కారంగా ఉంటుంది కదా! అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు బ్రాహ్మణ జీవితానికి యోగ్యంకానిది ఏదైనా జరిగితే ఏమంటారు? నా భావం ఇది కాదు, కానీ ఇది నా అలవాటు. ఎలాగైతే ఆ బలహీన సంస్కారం సహజ సంస్కారంగా అయిపోయిందో అదేవిధంగా బ్రాహ్మణాత్మకి ప్రతి శక్తి ఒక సహజ సంస్కారం. బలహీన సంస్కారం ఏదైతే తయారయ్యిందో అది దేహాభిమానానికి గుర్తు. మరయితే అర్ధమైందా; జ్ఞానిఆత్మతో పాటు బాబాతో మనస్ఫూర్వక స్నేహం అన్నింటినీ సహజం చేస్తుంది. స్నేహమే బ్రాహ్మణ జీవితంలో సహయోగమిస్తుంది మరియు స్నేహం అనేది స్మృతిని కష్టతరం చేయదు, మర్చిపోవటమే కష్టంగా ఉంటుంది. స్నేహిని మర్చిపోవటం కష్టంగా, స్మృతి చేయటం సహజంగా అనిపిస్తుంది.

అయితే బాప్‌దాదా వర్తమాన సమయంలో ప్రతి ఒక్క బిడ్డని ఇప్పుడు ఏ రూపంలో చూస్తున్నారు? ఎందుకంటే సమయం యొక్క వేగం అకస్మాత్తు ఆటను చూపిస్తూ ఉంది అందువలన బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను బాబా సమానంగా చూడాలనుకుంటున్నారు. ప్రతి ఒక్కరి ముఖంలో బాబా యొక్క మూర్తి ప్రత్యక్షమవ్వాలి. ప్రతి ఒక్కరి నయనాలలో ఆత్మీయత యొక్క నషా ఉండాలి. ముఖంలో సర్వప్రాప్తుల యొక్క చిరునవ్వు ఉండాలి, ప్రతి నడవడికలో నిశ్చయం యొక్క నషా ఉండాలి. వచ్చినవారందరు నిశ్చయబుద్ధి కదా! నిశ్చయబుద్ధి, చేతులెత్తండి! మంచిది, శుభాకాంక్షలు. కానీ నిశ్చయబుద్ధి యొక్క గుర్తు ఏమి చెప్తారు? నిశ్చయబుద్ధి తర్వాత ఏమంటారు? నిశ్చయబుద్ధి తర్వాత? విజయీ. నిశ్చయబుద్ధికి గుర్తు - విజయీ. మరయితే సదా నిశ్చయబుద్ధి అయిన వారి గుర్తు ఏమయ్యింది? సదా విజయీయా లేక అప్పుడప్పుడు విజయీయా? సదా విజయీగా ఉంటారు కదా! ఇప్పుడు సమయాన్ని అనుసరించి నిశ్చయబుద్ధికి ప్రత్యక్ష రుజువు విజయీ ఆత్మగా ఉండటం. ప్రయత్నం అనే మాటే లేదు. అనుకుంటున్నాను, ప్రయత్నిస్తున్నాను, అవ్వాలి...ఇలాంటి మాటలు వారి నోటి నుండి రావు. వారి నోటి నుండి సదా విజయం యొక్క ప్రత్యక్ష రుజువు కనిపిస్తుంది.

బాప్‌దాదా చూశారు - పిల్లలందరూ పురుషార్థీలే కానీ మధ్యమధ్యలో సోమరితనం అనేది పురుషార్థాన్ని తీవ్రం చేయడానికి బదులు బలహీనం చేసేస్తుంది. తిరిగి బాప్‌దాదాకి కూడా చాలా మధురాతి మధుర విషయాలు చెప్తున్నారు. ఏమంటున్నారు? ఏమంటున్నారో మిమ్మల్ని మీరు అడగండి. అయిపోతుంది, అవ్వాల్సిందే, సమయానికి చేరిపోతాం... ఈ సోమరితనం చేసిన ప్రతిజ్ఞను నిలుపుకోనివ్వదు. బాబా మేము కలిసే ఉన్నాం మరియు కలిసే వెళ్తాం, చేతిలో

Created by Universal Document Converter

చేయి వేసి వెళ్తాం అని ఏదైతే ప్రతిజ్ఞ చేశారో ఆవిధంగా సమానంగా కాకుండా కలిసి ఎలా వెళ్తారు? ఒక విషయం గురించి మాత్రం బాప్‌దాదాకి విశేషంగా సంతోషంగా ఉంది; ఏ విషయం గురించి? నడుస్తూ ఉన్న లేదా ఎగురుతూ ఉన్న పిల్లలు ఇద్దరూ కూడా బాబాపై ప్రేమలో మంచిమార్కులు పొందారు, సంపూర్ణంగా, సంపన్నంగా అవ్వటం అనేది వేరే విషయం కానీ బాబాపై ప్రేమ ఉంది, ప్రేమలో మంచిమార్కులు పొందారు. కానీ ఇప్పుడు సమానంగా అవ్వటంలో కూడా మార్కులు పొందాలి. బాబా మాటయే పిల్లల మాట, బాబా కర్మయే పిల్లల యొక్క కర్మ ఇలా సమానంగా అయ్యేటందుకు కేవలం ఒక మాటను సహజంగా ప్రత్యక్షంలోకి తీసుకురండి. చెప్పటానికి సహజమైనదే; ఆ ఒక్క మాట- బాప్‌దాదా చేయించేవారు. సహజంగా ఆత్మాభిమాని అవ్వటంలో కూడా నేను ఆత్మను, ఈ కర్మేంద్రియాల ద్వారా చేయించేవాడిని అనుకోవాలి మరియు ప్రతి కార్యంలో చేయించేవారు బాబా, నేను నిమిత్తుడను అనుకోవాలి. ఎందుకంటే రెండు మాటల కారణంగానే విఘ్నం వస్తుంది ఆ రెండు మాటలు – నేను మరియు నాది. చేయించేవారు బాబా అనే మాటతో నేను మరియు నాది అనేది సమాప్తి అయిపోతుంది. నేను నిమిత్తం, నిమిత్తంగా చేసిన వారు చేయిస్తున్నారు, నాది అనేది లేదు. మరయితే విన్నారా, బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో! 1. సత్యమైన, స్వచ్ఛమైన మనస్పూర్వక స్నేహం. బోళానాథుడైన బాబా సత్యమైన మనస్సుకి చాలా సహజంగా రాజీ అయిపోతారు. బోళానాథుడే రాజీ అయిపోయినప్పుడు ధర్మరాజు కూడా కన్నెత్తి చూడలేరు. ధర్మరాజుకి కూడా వీడ్కోలు (బై, బై) చెప్పి వెళ్ళిపోతారు. ఆయన కూడా బాబా సమాన పిల్లలైన మీకు వంగి నమస్కరిస్తారు. మీరు బాబాకి అంత ప్రియమైనవారు కానీ స్నేహంలో ఏ లీకేజ్ లేదు కదా అని పరిశీలించుకోండి. మీ దేహాభిమానం లేదా ఇతరుల ఏదొక విశేషతకు ప్రభావితం అవ్వటం అనే లీకేజ్ సమాప్తి అయిపోవాలి. అనుభవీమూర్తులు అవ్వాలి.

ఈరోజు మొదటిసారిగా ఎవరైతే వచ్చారో వారు లేచి నిల్చోండి. క్లాస్‌లో సగంమంది మొదటిసారిగా వచ్చినవారు, చాలా మంచిది, కూర్చోండి. ఇప్పుడు వచ్చినా కానీ బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఇప్పుడు ఆలశ్యం అనే బోర్డ్ అయితే పెట్టారు కానీ బాగా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టలేదు. అందువలన ఆలశ్యంగా వచ్చారు కానీ తీవ్రపురుషార్ధియై ముందుకి వెళ్ళిపోవాలి. ఒకవేళ ఈ సంగమయుగి సమయాన్ని ఒకొక్క సెకండుని సఫలం చేసుకుంటే సఫలత మీ జన్మసిద్ధఅధికారం అయిపోతుంది కానీ దయచేసి ధ్యాస పెట్టండి. సెకండు కూడా వ్యర్థమవ్వకూడదు. ధ్యాస అనే విషయంపై గమనం పెట్టుకుని వెళ్ళాలి. మొదటిసారిగా వచ్చిన వారికి మేము ముందుకి వెళ్ళిపోతాం అనే ధైర్యం ఉల్లాసం ఉన్నాయా? ఉన్నవారు చేతులెత్తండి. టి.వి.లో చూపించండి. లెక్క అడుగుతాను. అయినా కానీ బాప్‌దాదా మమీ అందరిపై పెట్టుకునే శుభ సంకల్పం ఏమిటంటే వెనుక వచ్చినా కానీ ముందుకి వెళ్ళి చూపిస్తారు. చూపిస్తారు కదా! ఎంతమంది లేచారో అంతమంది చప్పట్లు కొట్టండి. మంచిది, ఉల్లాసం ఉంది, ఉల్లాసంలోనే నడుస్తూ ఉండాలి.

బాప్‌దాదా అమృతవేళ పిల్లలందరి యొక్క చాలా మంచి మంచి ఆత్మిక సంభాషణ వింటూంటారు. రోజూ ఎక్కువమంది ఏమి చెప్తారో తెలుసా? ఎక్కువమంది ప్రతిజ్ఞ చేస్తారు – ఈ బలహీనతను ఈనాటి నుండి ఇక రానివ్వము... ఇలా లక్ష్యం పెట్టుకుంటారు కానీ లక్ష్యాన్ని లక్షణాలలోకి తీసుకురావటంలో సమయం పట్టేస్తుంది. ఒక్కదెబ్బతో బలిహారం అవ్వటం లేదు,

Created by Universal Document Converter

ఆలోచించగానే చేసేయాలి ఇప్పుడు ఇటువంటి తీవ్రవేగాన్ని తయారుచేస్కోండి. ఆలోచించటం మరియు చేయటం రెండూ సమానంగా ఉండాలి. ఆలోచించేది ఈరోజు కానీ చేయడానికి కొన్ని రోజులు, నెలలు పట్టేస్తున్నాయి, ఆ నెలల్లో అకస్మాత్తుగా ఏదైనా జరిగితే ఏమి గతి ఉంటుంది? బాప్‌దాదాకి ఒకొక్క బిడ్డపై విశేష ప్రేమ ఉంది, అందువలన బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే అందరూ బాబా సమానంగా అయిపోయి ఇప్పుడు తోడుగా ఉంటున్నారు, తోడుగా వెళ్ళాలి, కలిసే ఇంటికి వెళ్ళాలి మరియు తిరిగి రాజ్యం చేయడానికి మొదటి జన్మలో కలిసే రావాలి. ఇది ఇష్టమైనవారు చేతులెత్తండి. మీ సీట్‌ని బుక్ చేసుకోండి. చేపసుకుంటారా లేక ఆలోచిస్తారా? ఆలోచిస్తారా లేక బుక్ చేసుకుంటారా? బుక్ చేసుకోవలసిందే అనుకునేవారు చేతులెత్తండి. బుక్ చేసుకోవలసిందే, ఓహో! వచ్చిన వి.ఐ.పిలు కూడా చేతులెత్తుతున్నారు అద్భుతం, శుభాకాంక్షలు.

నలువైపుల ఉన్న తీవ్రపురుషార్ధి ఆత్మలకు, మనోభిరాముని యొక్క సత్యమైన మనస్సు కలిగిన స్నేహి పిల్లలకు, సదా స్వయం మరియు సేవలో ముమ్ముందుకి ఎగురుతూ ఉండే ఎగిరేకళ కలిగిన పిల్లలకు, సదా అమృతవేళ నుండి రాత్రి వరకు ప్రతి శ్రీమతాన్ని జీవితంలోకి తీసుకువచ్చేవారికి బాబా సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్పూర్వక వరదానాలను స్వీకరించండి. దేశ విదేశాలలోని పిల్లలందరినీ బాప్‌దాదా తన హృదయంలో ఇముడ్చుకుంటూ నమస్తే.

## ఫుల్‌స్టాప్ (బిందువు) పెట్టి, సంపూర్ణ పవిత్రతను ధారణ చేసి, మనసాశక్తి ద్వారా సుఖం-శాంతి యొక్క బిందువు ఇచ్చే సేవ చేయండి .... 30-11-08

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న మహాన్ పిల్లలను చూస్తున్నారు. ఏమి మహానత చేసారు? ప్రపంచం ఏదైతే అసంభవం అంటుందో దానిని సహజంగా సంభవం చేసి చూపించారు, అదే పవిత్రత యొక్క వ్రతం. మీరందరు పవిత్రత యొక్క వ్రతాన్ని ధారణ చేసారు కదా! బాప్‌దాదా ద్వారా పరివర్తన యొక్క ధృఢసంకల్పం యొక్క వ్రతం తీసుకున్నారు. వ్రతం తీసుకోవటం అంటే వృత్తి ద్వారా పరివర్తన చేసుకోవటం. వృత్తిని ఎలా పరివర్తన చేసుకున్నారు? మనమందరం సోదరులం అనే సంకల్పం చేసారు, ఈ వృత్తి యొక్క పరివర్తన ద్వారా ఎన్ని విషయాలలో పరివర్తన వచ్చింది, భక్తిలో కూడా వ్రతం పెట్టుకుంటారు కానీ మీరందరు ధృఢసంకల్పం చేసారు, ఎందుకంటే బ్రాహ్మణ జీవితానికి పునాది - పవిత్రత, మరియు పవిత్రత ద్వారానే పరమాత్మ ప్రేమ మరియు పరమాత్మ ప్రాప్తులు లభిస్తాయి. మహాత్మలు దీనిని కఠినంగా భావిస్తారు, అసంభవంగా భావిస్తారు కానీ మీరు పవిత్రతను స్వధర్మంగా భావిస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు, కొంతమంది మంచి, మంచి పిల్లలు ఉన్నారు, వారు సంకల్పం చేస్తున్నారు మరియు ధృఢసంకల్పం ద్వారా ప్రత్యక్షంలో పరివర్తన చూస్తున్నారు. ఇలా నలువైపుల ఉన్న మహాన్ పిల్లలకు బాప్‌దాదా చాలా-చాలా హృదయపూర్వక ఆశీర్వాదాలు ఇస్తున్నారు.

మీరందరు కూడా మనసా, వాచా, కర్మణా, వృత్తి, దృష్టి ద్వారా పవిత్రతను అనుభవం చేసుకుంటున్నారు కదా! పవిత్ర వృత్తి అంటే ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభకామన. దృష్టి

Created by Universal Document Converter